
www.quicktodaynews.com
# క్విక్ టుడే
QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 140 | గురువారం, ఫిబ్రవరి 08 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## నేటినుంచి అసెంబ్లీ
# బడ్జెట్ సమావేశాలు



- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష
- మంత్రులు అందుబాటులో ఉండాలని సూచన
- ఉభయ సభలను ఉద్దేశించి
- ప్రసంగించనున్న గవర్నర్
- కాళేశ్వర తదితర ప్రాజెక్టులపై చర్చించనున్న ప్రభుత్వం
- కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై
- ఎదురుదాడికి బిఆర్ఎస్ సిద్ధం

మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా

**హైదారబాద్,(క్విక్ టుడే) :** గురువారం నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన అందించాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకునేలా శాసనసభ వ్యవహారాల మంత్రి తోడ్పాటు అందించాలని గుత్తా కోరారు. భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీల అనుమతి విషయంలో ఆచితూచి చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పట్లు ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండలి, శాసన సభకు ఎన్నికైన నూతన సభ్యులకి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. శాసనసభ సమావేశాల సమయంలో అన్ని విభాగాలను కోఆర్డినేట్ చేసేందుకు, త్వరితగతిన సమాధానాలు సభ్యులకు అందించేందుకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ సమావేశాల్లో మంత్రులకు సబ్జెక్టుల వారీగా బాధ్యతలు ఇస్తున్నామని, సభ్యుల

మిగతా 3లో...

## డ్రోన్ పైలెట్లకు
# అత్యాధునిక శిక్షణ

**రిమోట్ సెన్సింగ్ తెలంగాణ ఎంవోయూ**
**సిఎం రేవంత్, ఇస్రో చైర్మన్ సోమనాథ్ సమక్షంలో ఒప్పందం**



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ

మిగతా 3లో...

## ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ

నేడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

వివరాలు 3లో

## మెట్రోలో ప్రయాణించిన
# రాష్ట్రపతి ముర్ము

### - విద్యార్థులతో ముచ్చటించి ధైర్యం చెప్పిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మెట్రోలో ప్రయాణించారు. ఉదయం ఢిల్లీ మెట్రో వద్దకు చేరుకుని టికెట్ తీసుకుని ట్రైన్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షల సమయం కావడంతో ధైర్యంగా ఉండాలని, ఒత్తిడికి లోనుకాకుడదని సూచించారు. పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు సూచనలు చేశారు. ఆ తరువాత పలువురు ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ హోదాలో మెట్రోలో ప్రయాణించడం ఇదే తొలిసారి. నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని దిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించి ఆశ్చర్యపరిచారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీ భద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట దిల్లీ

మిగతా 3లో...

## దేశాన్ని విభజించేందుకు
# కాంగ్రెస్ కుయుక్తులు



- ఉత్తరం..దక్షిణం అంటూ విభేదాల సృష్టి
- మా రాష్ట్రం..మా టాక్స్.. మా వనరులు అంటే ఎలా
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు అందిస్తున్నాం
- భారతరత్నను తమవాళ్లకే ఇచ్చుకున్న ఘనత వారిది
- రాహుల్ స్టార్టప్ పనిచేయదంటూ పరోక్ష వ్యాఖ్యలు
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(క్విక్ టుడే) :** దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది

మిగతా 3లో...



## దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన
# చర్యలుంటాయని హెచ్చరిక

### టీఎస్ఆర్టీసీ వీసీ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** దుండగుల చేతిలో దాడికి గురైన టీఎస్ఆర్టీసీ సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) వీసీ సజ్జనర్, ఐపీఎస్ పరామర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని టీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స

మిగతా 3లో...

## తెలంగాణలో పెరుగుతున్న
# ఎండల తీవ్రత

### అధికంగా ఉంటున్న పగటి ఉష్ణోగ్రతలు



వివరాలు 3లో

# రెండో రోజూ కొనసాగిన ఉచిత వైద్య శిబిరం



**నల్లగొండ, ఫిబ్రవరి 7, (క్విక్ టుడే) :**
వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 2 వ రోజు సియాన్ క్యాన్సర్ క్లినిక్స్ సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, రేడియేషన్ రహిత, అత్యంత గోప్యంగా, మానవ స్పర్శ లేకుండా ఉచిత ఓరల్ క్యాన్సర్, మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు అదేవిధంగా క్లౌ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత దంత పరీక్షలు కూడా నిర్వహించారు. బుధవారం దాదాపు 150మంది కి పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు .ఈ కార్యక్రమాన్ని గుత్తా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి -అఖిల రెడ్డి ల సారధ్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ యామ కవిత దయాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు, బీఆర్ ఎస్ నాయకులు హరికృష్ణ, అయితగాని స్వామి గౌడ్, కంచర కుంట్ల గోపాల్ రెడ్డి, నాగులవంచ వెంకటేశ్వర రావు, పాదురీ ఇంద్ర సేనా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, రేగట్టే సైదులు వలిశెట్టి మల్లయ్య, బైరగొని శ్రీనివాస్, బోస్కా మల్లేష్, ఏపీఎస్ అమరేందర్, పీఏ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డిని
# విమర్శించే అర్హత లేదు



**గుండాల, క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయి బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. బుధవారం గుండాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం తో పాటు రెండు నెలలు కాకముందే ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. రూ. 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు విచక్షణ కోల్పోయి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే మరోసారి ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసర పు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ లింగాల బిక్షం, కోల్కొండ యాదగిరి, రాజరత్నం, ఇమ్మడి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల అధ్యక్షుడిగా చిప్పలపల్లి సురేష్ ఎన్నిక



**గుండాల, క్విక్ టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని బహుజన్ సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్ అధ్వర్యంలో గుండాల మండల కమిటీ ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వీరస్వామి పాల్గొని ప్రసంగించారు. బహుజన రాజ్యంలో ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీల ఐక్యత చేసి భావితరాల భవిష్యత్ మార్చడం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షుడిగా చిప్పలపల్లీ సురేష్ నియమితులయ్యారు. అధ్యక్షులు మాట్లాడుతూ నాకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మందుల రాజు ప్రధాన కార్యదర్శిగా తాండ్ర గణేష్, బొనాసి ఉదయ్, కోశాధికారిగా తాండ్ర సుదర్శన్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మండల సీనియర్ నాయకులు బసెట్టి అర్జున్ ఇటుకల బాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి ఏక శిలా విగ్రహం శోభాయాత్ర





**నల్లగొండ, ఫిబ్రవరి 7 క్విక్ టుడే(ప్రతినిధి) :**
నల్లగొండలో ఎంతో ఘనంగా 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏక శిల విగ్రహాన్ని హైదరాబాద్ రోడ్ మర్రిగుడెం ఎల్లమ్మ గుడి వద్ద నుండి సన్నాయి, మేళ్ల తాళాలు, కోలాట, భజన బృందాలతో పాతబస్తీ హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర వచ్చే దారిలో వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులు, దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చుట్టుపక్కల కాలనీ మహిళలు మంగళ హారతులతో వచ్చే రథానికి పూలతో స్వాగతం పలికారు. కనీవినీ ఎరుగని రీతిలో మహిళలు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర లో హనుమాన్ వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఆలయ నిర్మాణ కమిటీ ట్రస్ట్ సభ్యులు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభ యాత్రను ప్రారంభించారు.

# ప్రత్యేక పారిశుధ్య వారోత్సవా లలో అందరూ భాగస్వాములు కావాలి

**గుండాల, క్విక్ టుడే :**
ప్రత్యేక పారిశుధ్య వారోత్సవా లలో అందరూ భాగస్వాములు కావాలని గుండాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి శ్రీనివాస్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ప్రత్యేక పరిశుద్ధ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మరిపడిగ, గంగాపురం, గుండాల గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలు వీధి గ్రామం మండలం పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక వారోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజలు భాగస్వాములై మీ గ్రామాన్ని, మీ వీధిని, మీ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామం లో ఉన్న రోడ్లు ఊడ్చడం, మోరీలు శుభ్రం చేయడం, రోడ్ల పైన ఉన్న గుంతలు మట్టి తొ పూడ్చి రోడ్డు



కి ఇరువైపుల ఉన్న ముళ్ల కంపలు తొలగించారు. ఈ కార్యక్రమంలో తాండ్ర అమరావతి శోభన్ బాబు, పంచాయతీ



కార్యదర్శి రాజు, ఆశ, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆహ్వానం

**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఒట్టిపల్లి భిక్షపతి ఆహ్వాన పత్రికను అందజేసి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సీతారాంపురం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర లో ఎంతో మంది భక్తులు పాల్గొని తమ కోరికలను తీర్చుకుంటున్నారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో కోరిన కోరికలు తీర్చే తల్లిగా అమ్మవారు కొలువై ఉన్నారని సుట్టుపట్టు మండలాలు తిరుమలగిరి, మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూర్, వలిగొండ, ఆలేరు, రాజాపేట, దేవరుప్పుల, లింగాల ఘనపూర్, పాలకుర్తి, జనగామ, బచ్చన్నపేట మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారని వెల్లడించారు.



సమ్మక్క సారమ్మ ప్రకృతి అందాలు వెదురులంక దట్టమైన చెట్లపొదలతో ప్రకృతి సిద్ధంగా ఆలయ ప్రాంగణం కనువిందు చేసే విధంగానే ఇక్కడ కూడా దట్టమైన అటవీ ప్రాంతాన్ని కల్పించే విధంగా చెట్ల మధ్యన వాతావరణం లో ఉన్న అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి రవాణా సౌకర్యం కల్పించి వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూయించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల వసతి గ్రామపంచాయతీ ద్వారా ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామని అన్నారు.

# దిశా రిపోర్టర్ ను బెదిరించిన వ్యక్తిపై ఘట్కేసర్ పీఎస్ లో కేసు నమోదు



**ఘట్ కేసర్, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ కి చెందిన దిశ రిపోర్టర్ ను ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడిన గోవింద్ పై బుధవారం ఘట్‌కేసర్ పీఎస్ లో కేసు నమోదు అయ్యింది. దిశ పత్రిక మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవిచంద్ర సమక్షంలో బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్



నాయకులు మచ్చేందర్ రెడ్డి, బీఎస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ తదితరులు ఘట్‌కేసర్ సీఐ గోవర్ధనగిరికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య విలేకరులు వారధిలాంటి వారని వారిపై బెదిరించడం పద్ధతి కాదని అన్నారు. అన్నోజిగూడలోని 3జ1 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను దిశ పత్రికలో వచ్చిన వార్తా కథనం ఆధారంగా కూల్చివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసి విలేకరిని చంపేస్తామని బెదిరించడం తగదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా తమ ప్రభుత్వమే నడుస్తోందని భ్రమలోనే ఉన్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన కొనసాగుతోందని గుర్తు చేశారు. పత్రికా విలేకరులను బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇకపై పత్రికా విలేకరులపై ఎవరైనా బెదిరింపులు, దాడులకు పాల్పడితే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, సిపిఐ ఘట్కేసర్ మండల కార్యదర్శి ఈశ్వర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఘట్‌కేసర్ మండల కార్యదర్శి మహేశ్, నాయకులు శివ, సుమన్ ఘట్‌కేసర్, మేడిపల్లి, ఉప్పల్ మండలాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్స్ మీడియా జర్నలిస్టులు జిల్లాల బుచ్చిరెడ్డి, రాజ్‌కుమార్, మల్లేశ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### - కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శేరి సవితారెడ్డి

**మేడిపల్లి, ఫిబ్రవరి 07, క్విక్ టుడే :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బి ఆర్ ఎస్ కుట్రలో భాగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు శేరి సవితా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకొని బేషరుతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. అతి తక్కువ సమయంలో మంచి సీఎంగా పేరు తెచ్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి పై బురదజల్లేందుకు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకే బి ఆర్ ఎస్ కుట్రపూరితంగా బాల్క సుమన్ తో మాట్లాడించి గొడవలు సృష్టించాలి అని చూస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

# తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలంగాణలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. మంగళవారం నగరంలో 35.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వేడిగాలులు వీస్తున్నాయి. రాత్రి పూట 22 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత తగ్గింది. గ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రెండురోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 22 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 21.6 డిగ్రీలుగా నమోదైంది. 75 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ, నైరుతి దిశల్లో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో కూడా వాతావరణ పొడిగా ఉండనుంది. రాయలసీమలో కూడా వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.

# నేటినుంచి అసెంబ్లీ

ప్రశ్నలకు వీలైనంత త్వరగా సమాధానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరగవద్దని, గతంలో ప్రోటోకాల్ విషయంలో తాను కూడా బాధితుడిని అని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేసుకున్నారు.
మండలిని అసెంబ్లీ ప్రాంగణంలో కు త్వరితగతిన షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కారం చెయ్యాలని చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కొత్త సభ్యుల కోసం సమావేశాల తర్వాత రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, భద్రతపై సమక్షలో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ డిపామెంట్ రామకృష్ణ రావు, డీజీపీ రవి గుప్త, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ముగ్గురు పోలీస్ కమిషనర్లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ కుయుక్తులు

రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా



నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునీకీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించిందని మోదీ గుర్తుచేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైందని పరోక్షంగా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లయినా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై
ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. యోడీ ప్రసంగిస్తున్నంతసేపు అధికార పార్టీ ఎంపిలు బల్లలు చరిచి సంతోషంవ్యక్తం చేశారు.

# డ్రోన్ పైలెట్లకు అత్యాధునిక శిక్షణ

డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకుయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు

# ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ

## నేడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 8న గురువారం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8వ తేదీన షబ్-ఎ-మెరాజ్‌కు సెలవు దినంగా ప్రకటించింది. ఇంతకుముందు, ఆప్షన్ హాలిడే గా ఉన్న దీనిని ఇప్పుడు సాధారణ సెలవుగా మార్చింది. షబ్-ఎ-మెరాజ్ ను ముస్లింలు పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజున ఈ పర్వానా మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. దీంతో, రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ జీవో కూడా విడుదల చేసింది. ప్రకటన విడుదల కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు దినం కానుంది. అలాగే ఏపీలో ఫిబ్రవరి 8న స్కూళ్లు, కాలేజీలకు, ఆఫీసులకు సెలవు ఇచ్చే అవకాశం ఉంది. దీనిపై ఏపీ ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. తెలంగాణలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయింతి సందర్భంగా హాలీడే ఉండనుంది. ఏప్రిల్ 9 ఉగాది సెలవు.. ఏప్రిల్ 11,12న రంజాన్ సెలవు ఇచ్చారు. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. ఏప్రిల్ 17 శ్రీరామనవమికి కూడా సెలవు ప్రకటించారు.జూన్ 17 బక్రీద్, జులై 17న మెహర్రం, జులై 29న బోనాల సందర్భంగా సెలవులు ఇచ్చారు. ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్ట్ 26 శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెలవులు ఇచ్చారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి హాలీడే ఉంది. సెప్టెంబర్ 16 ఇద్ నబీకి సెలవు, అక్టోబర్ 2న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సెలవు ఉంటుంది. అక్టోబర్ 12, 13 తేదీల్లో దసరా సెలవులు ఇచ్చారు. అక్టోబర్ 31 దీపావళి సెలవు ఉంది. నవంబర్ 15 గురునానక్ జయంతి సందర్భంగా సెలవు ఉంది. డిసెంబర్ 25 క్రిస్మస్ సెలవు ఉంది.

# మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము



మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డీఎంఆర్సీ ఎండీ వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్‌తో పాటు రాష్ట్రపతి భవన్‌లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా 'అమృత్ ఉద్యాన్-2024 ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యటకుల కోసం దిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లొచ్చని తెలిపింది.

# దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరిక

ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కండక్టర్, డ్రైవర్ కు టీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని సజ్జనర్ వారికి భరోసా కల్పించారు. దాడిలో గాయాలైన కండక్టర్ రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఫరూక్ నగర్ డిపోనకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. తమ తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో కండక్టర్ రమేష్, డ్రైవర్ షేక్ అబ్దుల్ కి గాయాలయ్యాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈ నెల 4న జరిగిందీ సంఘటన. ఈ ప్రమాదంలో తమ సిబ్బంది ఎలాంటి తప్పులేదని, ఉద్దేశపూర్వకంగా సిబ్బందిపై దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. కేసు నమోదు చేసి.. నిందితులు మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీంలను సోమవారం అరెస్ట్ చేశారని వివరించారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న సిబ్బందిపై క్రికెట్ బ్యాట్ తో దాడి చేయడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని, హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఈడీలు కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైది రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు

## మొక్కులు సమర్పించే అవకాశం



**హైదరాబాద్ :** మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది. సమ్మక్క-సారలమ్మకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించే సదుపాయాన్ని కల్పించింది. ఈ మొక్కుల చెల్లింపునకు ఆన్‌లైన్ సదుపాయం కల్పించింది దేవాదాయ శాఖ.మీ సేవ, పోస్టాఫీసులు, టీయాప్ ఫోలియో ద్వారా బుక్ చేసు కోవచ్చు. బరువు ప్రకారం డబ్బులు చెల్లించి మొక్కు సమర్పణ సేవ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. కిలోకు రూ. 60 చెల్లించి బరువుకు తగిన బంగారం సమర్పించొచ్చు. ఆన్‌లైన్‌లో మేడారం సమ్మక్క-సారలమ్మ ప్రసాదం పొందే అవకాశం కూడా కల్పించింది దేవాదాయ శాఖ. డబ్బులు పంపిస్తే కొరియర్ ద్వారా ప్రసాదం పంపించనుంది తపాలా శాఖ. ఈ మేరకు మేడారం ఆన్‌లైన్ సేవలను మంత్రి కొండా సురేఖ ప్రారంభించింది.

# ఈసీకి శరద్ పవార్ సూచించిన

## కొత్త పార్టీ పేర్లు, గుర్తులు ఇవే



**ముంబై:** ఎన్సీపీకి చెందిన శరద్ పవార్ వర్గం ఎన్నికల సంఘానికి (ఈసీ) మూడు కొత్త పార్టీ పేర్లు, మూడు గుర్తులను సూచి ంచింది. శరద్ పవార్ కాంగ్రెస్, మీ రాష్ట్ర వాది, శరద్ స్వాబి ,మాని అన్న పార్టీ పేర్లను ప్రతిపాదించింది. అ లాగే టీ కప్పు, పొద్దుతిరుగుడు పువ్వు, ఉద యి ంచే సూర్యుడు గుర్తులు పరిశీలించాలని ఈసీని కోరి నట్లు శరద్ పవార్ వర్గం పేర్కొంది.కాగా, ఎన్సీపీలో తిరుగుబాటు చేసి బీజేపీ, షిండే ప్ర భు త్వంలో చేరిన శరద్ పవార్ అబ్బాయి అజిత్ పవార్ వర్గానికి అనుకూలంగా ఎన్ని కల సం ఘం (ఈసీ) మంగళవారం తీర్పు ఇచ్చింది. ఆయన వర్గమే అసలైన ఎన్సీపీ అని ప్రకటి ంచింది. ఎన్సీపీ ఎన్నికల గుర్తు గడియారం కూడా అజిత్ పవార్ వర్గానికి చెందు తుందని పేర్కొంది.మరోవైపు ఫిబ్రవరి నెలాఖరులో రాజ్యసభ ఎన్నికలతోపాటు త్వరలో లోక్ సభ ఎన్ని కలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త పార్టీ పేరు, ఎన్నికల గుర్తును ఎంచు కోవాలని శరద్ పవార్ వర్గాన్ని ఈసీ కోరింది. బుధవారం సాయంత్రం 3 గంటలలోగా మూ డు పార్టీల పేర్లు, గుర్తుల ప్రతిపాదనలు పంపాలని సూచించింది. అయితే అజిత్ వర్గానికే ఎన్సీపీ చెం దుతుందన్న ఈసీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తున్నది.

# టార్గెట్ మధుర..ఇక కృష్ణ జన్మభూమిపై బీజేపీ ఫోకస్ : యోగి ఆదిత్యానాధ్



**అయోధ్య:** అయోధ్యలో రామ మందిర ప్రారం భోత్సవం అనంతరం తమ తదుపరి లక్ష్యం కృష్ణుడని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చే శారు. రాష్ట్ర అసెంబ్లీలో యోగి మాట్లాడుతూ కృష్ణ జన్మభూమి భూ వివాదం బీజేపీ తదుపరి ప్రాధాన్యత జాబితాలోకి రానుందని తేల్చి చెప్పారు. మదురలో 17వ శతాబ్దానికి చెందిన మసీదు షాహి ఈద్గా శ్రీకృష్ణుడు జన్మస్థలంపై నిర్మించారని హిందూ పిటిషనర్లు వాది స్తున్నారు.ఈ స్థలంపై ఇటీవల అలహాబాద్ హైకోర్టు ఆర్కియాలజికల్ సర్వేకు అనుమతి ఇచ్చింది. ఇక బీజేపీ ఫైర్‌బ్రాండ్ నేత వ్యాఖ్యలతో అయోధ్య అనంతరం కాశీ (వారణాసి), మధుర అంశాలు కాషాయ పార్టీ ప్రధాన అజెండాగా ముందుకొచ్చాయని విస్పష్టంగా వెల్లడై ంది. కాశీ, మధుర కూడా విముక్తి అయితే హిందువులుఇక ఆలయాలకు సంబంధించిన సమస్యలను మరిచిపోతారని అయోధ్య ఆలయ ట్రెజరర్ గోవింద్ దేవ్ గిరి మహరాజ్ పేర్కొన్న నేపథ్యంలో యోగి ఆదిత్యానాథ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరిం చుకున్నాయి. అయోధ్య 5000 ఏండ్లకు పైగా అన్యాయానికి గురైందని యోగి వ్యాఖ్యాని ంచారు. సుప్రీంకోర్టు తీర్పు నేపధ్యం లో అయోధ్యలోని రామజన్మభూమిలో నూతనంగా నిర్మిం చిన రామాలయాన్ని జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# ఘట్ కేసర్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాటూరి శ్రీనివాస్ గౌడ్




**ఘట్‌కేసర్, క్విక్ టుడే :** ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ గోవర్ధనగిరిని రాచకొండ మీడియా క్లబ్ ఫౌండర్ (అధ్యక్షులు) మాటూరి శ్రీనివాస్ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఎన్సీపీ కార్యాలయం వద్ద.. శరద్ పవార్‌కు మద్దతుగా బ్యానర్లు



**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) ప్రధాన కార్యాలయం వద్ద శరద్ పవార్‌కు మద్దతుగా భారీగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల గుర్తు మీదైనప్పటికీ 'బాప్ (శరద్ పవార్) హమారా' అంటూ అజిత్ పవార్ వర్గాన్ని విమర్శించారు. ఈ భారీ పోస్టర్లకు సంబం ధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఎన్సీపీలో తిరుగుబాటు చేసి బీజేపీ, షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ వర్గానికి అనుకూలంగా ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం తీర్పు ఇచ్చింది. అజిత్ పవార్ వర్గమే అసలైన ఎన్సీపీ అని ప్రకటించింది. ఎన్సీపీ గడియారం గుర్తు అజిత్ పవార్ వర్గానికి చెందుతుందని పేర్కొంది.కాగా, ఈ నెలాఖరులో రాజ్యసభ ఎన్నికలతోపాటు త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో కొత్త పార్టీ పేరు, ఎన్నికల గుర్తును ఎంచుకోవాలని శరద్ పవార్ వర్గాన్ని ఈసీ కోరింది. బుధ వారం సాయంత్రం 3 గంటలలోగా మూడు ప్రతిపాదనలు పంపాలని సూచించింది. ఈ నేపథ్యంలో 'ఉదయించే సూర్యుడు' గుర్తును శరద్ పవార్ ఎంచుకోవచ్చని తెలుస్తున్నది. అ లాగే అజిత్ వర్గానికే ఎన్సీపీ చెందుతుందన్న ఈసీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమయ్యారు.

# తెనాలిలో మట్టిపెళ్లలు మీదపడి మున్సిపల్ కార్మికుడు మృతి



**అమరావతి :** గుంటూరు జిల్లా తెనాలి విషాదం చోటు చేసుకుంది. ఐతానగర్‌లో మున్సిపల్ కార్మికుడు పనిచేస్తుండగా మట్టిపెళ్లలు మీద పడి మృతి చెందాడు. తాగునీటి పైపులైన మరమ్మతు పనులు చేస్తుండగా ఒక్కసారిగా మట్టిపెళ్లలు విరిగిపడి మున్సిపల్ కార్మికుడు వెంకటేశ్వర్లు మీదపడ్డాయి. దీంతో కార్మికుడు ఊపిరాడక మృతి చెందాడు. పోలీసులు, మున్సిపల్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్కాజిగిరి ప్రజలు ఓడించినా మైనంపల్లికి బుద్ధి రాలేదు

# : అశోక్ గౌడ్ దూసరి




**లండన్ :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు మైనంపల్లి హనుమంత రావు ఓడించినా బుద్ధి రాలేదని ఎన్నారై బీఆర్ఎస్ ఎన్నారై యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కూడా బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుపై వ్యక్తిగత విమర్శలు చేశారు. కానీ, ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అయినా ఇంకా సిగ్గు లేకుండా అవే విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మైనంపల్లి నిజంగానే వయసులో పెద్దవాడైతే సంస్కారవంతంగా మాట్లాడి, నిర్మాణాత్మక విమర్శలు చెయ్యాలి. కానీ ఇలా వీధి రౌడీ లాగా మాట్లాడితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అశోక్ తెలిపారు. మైనంపల్లి హనుమంత రావు రాజకీయ జీవితం ముగిసిందని తాను ఎక్కడ నిలబడి ఓటు అడిగినా ప్రజలు ఆదరించే పరిస్థితి లేదని తెలుసుకొని అసహనంతో, మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని విమర్శించారు. నేడు బీఆర్ఎస్ పార్టీకి తాత్కాలిక విరామం మాత్రమేనని కార్యకర్తలమంతా కేసీఆర్ వెంటే ఉంటామన్నారు.

# శ్రీశైలం ఆలయాన్ని దర్శించుకున్న బిహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**అమరావతి :** శ్రీశైల భ్రమరాంభ మల్లిఖార్జున స్వామిని బిహార్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని కృష్ణదేవారాయ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు.

బిహార్‌కు చెందిన 22 మంది కాంగ్రెస్ ఎ మ్మె ల్యేలు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్జన పూజలు చేసి దర్శిం చుకు న్నారు. తెలంగాణ ఎమ్మెల్యే వంశీకృష్ణ బిహార్ ఎమ్మెల్యేలకు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యేలు బిహారుకు వెళ్లారు.బిహార్‌లో ఇటీవల జేడీయూ బీజేఎ సంకీర్ణ ప్రభు త్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం శాసనసభలో ఈ నెల12 బలనిరూపణ చేసుకుంటుంది. దీంట్లో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేజారి పోకు ండా ఉం డేందుకు ఆ పార్టీ అధిష్టానం రెండు రోజుల క్రితం వారిని తెలంగాణకు పంపి రిసార్ట్స్‌లో ఉంచింది.

# ఏపీలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల..

## 6,100 పోస్టుల భర్తీకి నిర్ణయం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది . ఈ మేరకు సచివాలయంలో 6,100 ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ విడుదల చేశారు. 2,280 ఎస్జీటీ పోస్టులు , 2,299 స్కూలు అసిస్టెంట్ పోస్టులు , 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు, 42 ప్రిన్సిపల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. ఈనెల 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, ఏప్రిల్ 7న ఫలితాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా 23 వేల పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి 6,100 పోస్టులను మాత్రమే విడుదల చేయడాన్ని నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# షర్మిల కోసం రంగంలోకి దిగిన బ్రదర్ అనిల్.. వైఎస్ జగన్‌పై కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల భర్త, క్రైస్తవ మత ప్రచారకుడు బ్రదర్ అనిల్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెంలో పాస్టర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మరి కొద్దిరోజుల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ అధిష్టానం షర్మిలను ఏపీకి చీఫ్ గా నియమించిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా పాస్టర్ల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ ' బలవంతుడిని ఓడించడానికి దేవుడు ఎప్పుడూ బలహీనులను ఎంచుకుంటాడని' వ్యాఖ్యనించారు. దేవుని రాజ్యం రావాలని ప్రజలను భూమి మీదకు పంపించాడని అన్నారు. తాను రాజకీయం గురించి మాట్లాడడం లేదని దేవుడు తనకు ఉన్నతమైన పిలుపునిచ్చాడని పేర్కొన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో వైఎస్ జగన్ ప్రభుత్వం రావాలని షర్మిల, ఆమె భర్త బ్రదర్ అనిల్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సభలు , సమావేశాలు నిర్వహించారు. నాటి ఎన్నికల్లో వైసీపీ 175 సీట్లలో 151 సీట్లల్లో గెలుపొంది ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత కుటుంబంలో మనస్పర్థాలు రావడంతో షర్మిల జగన్‌కు దూరంగా ఉంటూ తెలంగాణలో వైస్సార్‌టీపీ పార్టీ పెట్టి ప్రచారం చేశారు.ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు వస్తుండడంతో రెండు నెలల క్రితం పార్టీని విలీనం చేసి కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఎదుర్కొనడానికి



వైఎస్ షర్మిల సరైన నాయకురాలని భావించి ఏపీ కాంగ్రెస్ బాధ్యతలను అప్పగించింది.

# మన ఫార్మాకు మరో దెబ్బ.. ఇన్వెస్ట్‌మెంట్లు

## పొరుగు రాష్ట్రానికి తరలివెళ్లే అవకాశం..!

**హైదరాబాద్:** దేశ ఔషధ రాజధానిగా, లైఫ్‌సైన్సెస్ హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్ కీర్తి రానున్న రోజుల్లో మసకబారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫార్మా, లైఫ్‌సైన్సెస్ పెట్టుబడుల విషయంలో ఇప్పటికే ఉత్తరప్రదేశ్ నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న హైదరాబాద్‌కు తాజాగా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పోటీ మొదలైంది. దీనికితోడు హైదరాబాద్ ఫార్మాసిటీపై రాష్ట్ర ప్రభుత్వం ఎటూ తేల్చకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నది. దీంతో పలు కంపెనీలు యూపీ, ఏపీలో అవకాశాలను అందిపుచ్చుకోవడంపై దృష్టి కేంద్రీకరించాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తుంటే.. తెలంగాంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా 'నిమ్మకు నీరెత్తినట్టు' వ్యవహరిస్తున్నది.అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కుకేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు బల్క్‌డ్రగ్ పార్కును మంజూరు చేసిన విషయం విదితమే. దీంతో ఏపీ ప్రభుత్వం రూ.1,235 కోట్లతో అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద 2 వేల ఎకరాల్లో ఈ పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈపీసీ విధానంలో ఈ పార్కు నిర్మాణానికి బిడ్లు ఆహ్వా నించింది. దీని ద్వారా రూ.14,340 కోట్ల పెట్టుబడులు రాబట్టడంతోపాటు అందులో ఏర్పాటయ్యే 100కుపైగా ఫార్మా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా 27,360 మందికి ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటికే ఏపీలో 300కుపైగా ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వీటిలో ఏటా రూ.41,500 కోట్ల విలువైన ఉత్పత్తులు జరుగు తున్నాయి.ఫార్మా రంగంపై రాష్ట్ర ప్రభుత్వ నిరాసక్తతఫార్మా రంగంపై రేవంత్ సర్కారు ఆసక్తి చూపకపోవడంతో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన 70కిపైగా ఔషధ కంపెనీలు యూపీ ప్రభుత్వంతో సంప్ర



దింపులు జరుపుతున్నట్టు సమాచారం. దీనికితోడు ఏపీలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటైతే మన రాష్ట్రంలో ఫార్మా రంగానికి గడ్డు పరిస్థితి తప్పదన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమ వుతున్నాయి. ఏపీకి ఓడరేవులు కూడా ఉండటం ఆ రాష్ట్రానికి సానుకూల అంశమని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తు న్నాయి. హైదరాబాద్‌లో ఔషధ రంగానికి బలమైన ఎకోసిస్టం ఉన్న ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలపై సందిగ్ధత నెలకొనడంతో పలు ఫార్మా కంపెనీలు ప్రత్యా మ్నాయాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.ఎటూ తేల్చని రేవంత్ సర్కారుహైదరాబాద్‌లో ఫార్మాసిటీ ఏర్పాటుకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం ఎటూ తేల్చడంలేదు. హైదరాబాద్ శివార్లలో సుమారు 16 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయి ంచిన గత ప్రభుత్వం.. అందులో ఇప్పటికే 13 వేల ఎకరాలు సేకరించింది. దీనికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అను మతులు కూడా రావడంతో పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించాలని అనేక ఫార్మా కంపెనీలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి కేటీఆర్ దావోస్, అమెరికా, లండన్‌లో పర్యటించినప్పుడు తెలంగాణలో ఫార్మా, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతోపాటు ప్రభు త్వంతో ఒప్పందాలు కూడా చేసుకున్నాయి. దీంతో హైదరాబాద్ ఫార్మాసిటీలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మౌలిక సదుపాయాలను, కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (సీఈటీపీ)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఫార్మాసిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని గత ప్రభుత్వమే కేంద్రానికి డీపీఆర్‌లు కూడా సమర్పించింది.అంతా గందరగోళమే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టగానే ఫార్మాసిటీని రద్దుచేస్తున్నట్టు ప్రకటించింది. దానికి బదులుగా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కొత్త ప్రతిపాదన సమర్పిస్తామని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను పక్కన పెట్టాలని కోరారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిజంగానే ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తారా? లేక ప్రభుత్వ పెద్దల మదిలో మరేదైనా ఆలోచన ఉన్నదా? అనేది స్పష్టమవడంలేదు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..

బహుళజాతి కంపెనీల వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ ఉండదని సెలవిచ్చారు. రాష్ట్రం లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లను ప్రోత్సహించేందుకు త్వరలో కొత్త పాలసీని తీసు కొస్తామని చెప్పారు. దీంతో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆస క్తితో ఉన్న కంపెనీలన్నీ పునరాలోచనలో పడ్డా యి. ఫలితంగా రాష్ట్రంలో ఫార్మా రంగం భవిష్యత్తు అగమ్యగోచరంగా మా రింది.

# లాభాల్లో ట్రేడవుతున్న స్టాక్ మార్కెట్లు.. 22 వేల మార్క్ దగ్గర నిఫ్టీ

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న సానుకూల సంకేతాలకు తోడు, దేశీయంగా దిగ్గజ షేర్లు రాణించడం కలిసొచ్చింది. దాంతో బుధవారం నాటి ట్రేడింగ్‌ను మార్కెట్లు ఉత్సాహంగా మొదలుపెట్టాయి. ఆరంభంలో నిఫ్టీ 22 వేల మార్క్‌పైన కదలాడింది.ఇవాళ ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 154.47 పాయింట్లు లాభపడి 72,340.56 వద్ద.. నిఫ్టీ 53.75 పాయింట్ల లాభంతో 21,983.15 వద్ద ట్రేడయ్యాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి 83.03 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది.నిఫ్టీలో లైఫ్, ఎస్‌బీఐ, కోల్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు రాణిస్తుండగా.. భారత్ పెట్రోలియం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, విప్రో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి.

అమెరికా మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. డోజోన్స్ 0.4శాతం, ఎస్ అండ్ పీ సూచీ 0.2శాతం, నాస్‌డాక్ 0.1 శాతం మేర లాభపడ్డాయి.జపాన్ మినహా ఆసియా-పసిఫిక్ సూచీలు ఇవాళ రాణిస్తున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.61 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 0.4 శాతం, దక్షిణ కొరియా కోస్పి 1.4 శాతం మేర లాభాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ మాత్రం 0.11 శాతం మేర కుంగింది.




# టీటీడీ విద్యార్థినులకు నెలకోసారి శ్రీవారి దర్శనభాగ్యానికి చర్యలు

## : జేఈవో సదా భార్గవి

**తిరుపతి :** టీటీడీ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జేఈవో సదా భార్గవి కోరారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 31వ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఈవో హాజరై మాట్లాడారు. నీట్, ఎంసెట్, లాసెట్, సీఎ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు కోచింగ్ వసతి కల్పిస్తామన్నారు. ఈ సంవత్సరం వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించారు.

భక్తుల కానుకల ద్వారా టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, ఏకాగ్రతతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. కళాశాలలో నిర్వహించే మెంటార్ షిప్, ప్రేరణ లాంటి కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థినులకు నెలకోసారి తిరుమల స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు.విద్యార్థినులు చదువుతోపాటు తమకు నచ్చిన రంగంలో రాణించేందుకు సాధన చేయాలన్నారు.



# గుడ్లను ఉడకబెట్టేటప్పుడు పగిలిపోకుండా ఉండాలంటే ఈ చిట్కాలను పాటించండి

**న్యూఢిల్లీ:**ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే గ్లాసెడు పాలు, ఒక కోడిగుడ్డు తింటే సరిపోతుందని ప్రతి వైద్యుడు, ఆరోగ్య నిపుణుడు సూచించే ప్రాథమిక ఆరోగ్య సూత్రం ఇదే. మరి వారి సూచనలో కోడిగుడ్డుకు అంత ప్రాధాన్యం ఉన్నందున గుడ్లను ఉడకబెట్టేటప్పుడు అవి పగిలిపోకుండా ఉండాలంటే ఏమి చేయాలో కొన్ని చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.గుడ్లు ఉడకబెట్టిన సమయంలో కొన్ని సమస్యలు ఎదురవుతుంటాయి. ఉడికేటప్పుడు పెంకు పగిలి సొన బయటకు రావడం జరుగుతుంది. దీంతో పాటు పెంకు సరిగా రాక ఉడికిన గుజ్జుతో పెంకు బయటకు రావడం కూడా సమస్యగా మారుతుంది. ఇటువంటి సమస్యలు రాకుండా ఉండాలంటే కొన్ని సూచనలు పాటించాలని సూచిస్తున్నారు .మీరు గుడ్ల సంఖ్యకు అనుగుణంగాపాత్రసైజును ఎంచుకుని ఉడికిస్తే సరైన ఫలితం ఉంటుంది, గుడ్ల సంఖ్య ఎక్కువై పాత్ర చిన్నదయినపుడు ఉడికే సమయంలో గుడ్డు మరో గుడ్డుకు తగిలి పగిలిపోతుంది. ఎక్కువ గుడ్లను ఉడకబెట్టాలనుకుంటే పెద్ద పాత్ర తీసుకోవాలని వంట ప్రవీణులు సూచిస్తున్నారు.వెనిగర్‌తో సులభంగా.. గుడ్లు చక్కగా ఉడకాలంటే వెనిగర్ ఉపయోగించాలి. ముందుగా ఒక పాత్రను తీసుకొని అందులో నీటిని నింపి ఆ తర్వాత ఒక టీస్పూన్ వెనిగర్ వేయాలి. ఆ తర్వాత గుడ్లను వేడిచేస్తే పెంకులు ఈజీగా ఊడి వస్తాయని తెలిపారు. ఇక రిఫ్రిజిరేటర్‌లో ఉంచి తీసిన కోడిగుడ్డును వెంటనే వేడి నీటిలో వేసి ఉడికించే ప్రయత్నం చేసినా అవి పగలిపోయేందుకు అవకాశాలుంటాయి. గుడ్లను ఫ్రిజ్ నుంచి తీసాక గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత ఉడికిస్తే సులువుగా పెంకులు ఊడివస్తాయి .మరో చిట్కా ఏమిటంటే..ఒక పాత్రలో సగం వరకు నీటిని నింపి ఉప్పు లేదా వెనిగర్ వేసి మరిగించాలి. నీరు గోరువెచ్చగా అ



యిన పిదప గుడ్లను వేసి మూతపెట్టి 15 నిమిషాలు ఉడికిస్తే సులభంగా ఊడి వస్తాయి.

# 22 ఏళ్ల కిందట తప్పిపోయిన బాలుడు.. సన్యాసిగా తల్లికి కనిపించాడు

**న్యూఢిల్లీ:** సుమారు 22 ఏళ్ల కిందట తప్పిపోయిన బాలుడు సన్యాసిగా తల్లికి కనిపించాడు. ఆమెను భిక్ష అడుక్కొని తిరిగి వెళ్లిపోయాడు. ఈ సంఘటన సినిమాను తలపించింది. 2002లో ఢిల్లీకి చెందిన 11 ఏళ్ల పింకు గోలీలు ఆడటంపై తండ్రి రతీపాల్ సింగ్, తల్లి భానుమతి మందలించారు. దీంతో ఆ బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు అతడి గురించి వెతికినా ఫలితం లేకపోయింది.కాగా, సన్యాసిగా మారిన పింకు 22 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ అమేథీ జిల్లాలోని ఖరౌలి గ్రామంలో కనిపించాడు. సన్యాసి వస్త్రధారణలో ఉన్న అతడు సారంగిని వాయిస్తూ పాటలు పాడుతూ గ్రామస్తులను భిక్ష అడిగాడు. అయితే ఇంటి నుంచి పారిపోయిన పింకూనే ఆ సన్యాసి అని ఆ గ్రామంలో ఉన్న అతడి బంధువులు గుర్తించారు. ఢిల్లీలో ఉన్న తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఆ గ్రామానికి చేరుకున్నారు.మరోవైపు శరీరంపై ఉన్న మచ్చ ఆధారంగా ఆ సన్యాసిని తప్పిపోయిన పింకూగా తల్లి భానుమతి గుర్తించింది. అయితే తల్లీ, కుమారుడి కలయిక ఎంతోసేపు నిలువలేదు. తల్లి నుంచి భిక్ష స్వీకరిస్తేనే తన సన్యాస జీవితానికి పూర్తి సార్థకత లభిస్తుందని అతడు తెలిపాడు. అందువల్ల దైవ నిర్ణయం వల్లనే తన కుటుంబాన్ని తిరిగి కలుసుకోగలిగినట్లు చెప్పాడు. తల్లి నుంచి భిక్ష తీసుకున్న అతడు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎంత నచ్చజెప్పినా వినకుండా వారిని విడిచి ఆ గ్రామం నుంచి వెళ్లిపోయాడు.కాగా, తన కుమారుడు పింకూను విడిచిపెట్టేందుకు అతడికి చెందిన మఠం రూ.11 లక్షలు డిమాండ్ చేసినట్లు



తండ్రి రతీపాల్ సింగ్ ఆరోపించాడు. తన వద్ద అంత డబ్బు లేదని ఆయన వాపోయాడు.

# శివ బాలకృష్ణ ఇంట్లో ముగిసిన ఏసీబీ సోదాలు.. రూ. 84.60 లక్షల నగదు సీజ్

**హైదరాబాద్ :** హెచ్‌ఎండీఏ మాజీ ప్లానింగ్ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు ముగిశాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర వెల్లడించారు. శివబాలకృష్ణకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. సమీప బంధువులు, ఆయన స్నేహితులు, సహ ఉద్యోగుల ఇళ్లలో మొత్తం 17 ప్రదేశాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఆయన ఇంట్లో రూ. 84.60 లక్షల నగదు, 2 కిలోల బంగారం, 5.5 కిలోల వెండి, 32 లక్షలు విలువ చేసే వాచ్‌లు, 3 విల్లాలు, 3 ఫ్లాట్స్, 90 ఏకరాల భూమిని గుర్తించామని తెలిపారు. భూమి ఆయన పేరుతో పాటు బినామీల పేరుపై ఉన్నట్లు గుర్తించామన్నారు. మార్కెట్ వాల్యూ ప్రకారం భూముల విలువ సుమారు రూ. 60 కోట్లు ఉంటుంది. మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ రూ. 75 కోట్లు ఉంటుందన్నారు. ఈ సోదాలు ఇంకో నాలుగు చోట్ల కొనసాగుతున్నాయి. శివ బాలకృష్ణపై కేసు నమోదు చేసి, రేపు న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. తదుపరి కస్టడీకి తీసుకుంటాం.. కొన్ని విషయాలు ఆయన చెప్పలేదు.. మా విచారణకు సహకరించ లేదు. కస్టడీకి తీసుకుంటే మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.మిగతా అధికారుల్లో టెన్షన్..శివ బాలకృష్ణ అరెస్ట్‌తో హెచ్‌ఎండీఏలో పని చేస్తున్న మిగతా అధికారుల్లో టెన్షన్ నెలకొంది. హెచ్‌ఎండీఏ పరిధి ఏడు జిల్లాల్లో విస్తరించి ఉండగా.. గతంలో అనుమతుల ఇచ్చిన ఫైల్స్ అన్నింటిని పరిశీలించే యోచనలో ఏసీబీ ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో హైరేజ్ అపార్ట్‌మెంట్స్‌కు అనుమతుల్లో వారు భారీగా లంచాలు పొందినట్లుగా ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఎన్నికల కోడ్ రెండు రోజుల ముందు భారీ ఎత్తున లాండ్ కన్వర్వేషన్ జరిగిందని తెలుస్తోంది. ఉప్పల్‌లో శివ బాలకృష్ణ సోదరి ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శివ బాలకృష్ణ సోదరి, ఇద్దరు కొడుకులు హెచ్‌ఎండీఏలో శివ బాలక్రిష్ణ దగ్గరే పని



చేశారు. శివ బాలకృష్ణ సోదరి కొడుకులు ఇద్దరు శివ బాలకృష్ణ బినామీలుగా ఉన్నట్లుగా గుర్తించారు. హైరైస్ బిల్డింగ్ జోన్ పరిధిలోకి భూముల మార్పు జరిగిందని భావిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ పరిధిలో సైతం భారీగా భూ మార్పిడి జరిగిందని సమాచారం.. ఆ రెండు రోజుల్లో రూ. 200 కోట్ల భూములు చేతులు మారినట్టు ఏసీబీ గుర్తించింది.

# తాపీ మేస్త్రీ కావలెను.. జీతం రూ.4లక్షలు.. యూఎస్ కాన్సులేట్ జాబ్ ఆఫర్

**హైదరాబాద్ :** తాపీ మేస్త్రీ ఇంటి నిర్మాణంలో వీరి పాత్ర చాలా కీలకం. వీరు రోజువారీ కూలీలుగా పనిచేస్తుంటారు. రోజుకు ఎంతలేదనుకున్నా.. వెయ్యి రూపాయల నుంచి రూ.1,500 వరకూ సంపాదించగలరు. కానీ వారికి ప్రతిరోజు పని దొరకడం చాలా కష్టం. ఇక వర్షాకాలం అయితే మరీ దారుణం.. ఇంట్లో కూర్చోవాల్సిందే. అలాంటి వారికోసం ఓ సంస్థ బంపర్ ఆఫర్ ఇచ్చింది. తాపీ మేస్త్రీ కోసం ఏకంగా ఉద్యోగ నియామకం చేపట్టింది. తాపీ మేస్త్రీ కావాలెను అంటూ సోషల్ మీడియాలో ప్రకటన ఇచ్చింది. భారీ వేతనాన్ని కూడా ఆఫర్ ఇచ్చింది.ఇంతకీ ఆ సంస్థ ఏంటనుకుంటున్నారా..? తెలుగు రాష్ట్రాల పరిధిలో వీసా సేవలు అందించేందుకు హైదరాబాదులో ఏర్పాటైన అమెరికా కాన్సులేట్ జనరల్ ఏకంగా రూ.4.47 (4,47,349) లక్షల వార్షిక



వేతనంతో ఈ ఉద్యోగ నియామకం చేపట్టింది. ఈ వేతనానికి తోడు ఇతర ప్రయోజనాలు కూడా ఉంటాయని వెల్లడించింది.

కనీస విద్యార్హత ఎనిమిదో తరగతని, తప్పనిసరిగా ఆంగ్ల భాష వచ్చి ఉండాలని, హిందీ లేదా తెలుగు భాషలు మాట్లాడగలిగి ఉండాలని నిబంధన విధించింది.ఫ్లోరింగ్, మార్బుల్ ఫ్లోరింగ్, కాంక్రీట్ బ్లాక్స్ వాల్, స్టోన్ లేయింగ్, కట్టింగ్, బ్రిక్ వర్క్ తదితర పనుల్లో కనీసం రెండేళ్లైనా అనుభవం ఉండాలని పేర్కొంది. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 25గా పేర్కొంది. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించవల్సిందిగా తెలిపింది.

తాపీమేస్త్రీ నియామక దర ఖాస్తులు ఎలక్ట్రానిక్ పద్దతిలో మాత్రమే ఆమోదించబడతాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ నియామక నోటిఫికేషన్ సోషల్ మీడి యాలో తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు.

## నీలోఫర్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం.. ప్రాంగణమంతా దట్టంగా కమ్ముకున్న పొగ



**హైదరాబాద్:**హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం సంభవించింది. మొదటి అంతస్తులోని ల్యాబ్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో ఆస్పత్రి పరిసరాల్లో దట్టమైన పొగ కమ్ముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఆస్పత్రి ఆవరణకు చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆస్పత్రిలో మంటలు అంటుకోవడంతో రోగులు, ఆస్పత్రి తీవ్ర భయందోళనలకు గురవుతున్నారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇంటర్ అర్హతతో.. ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో 260 నావిక్ పోస్టులు




**న్యూఢిల్లీ:** నావిక్ జనరల్ డ్యూటీ పోస్టుల భర్తీకి ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10о2 (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. ఈ పోస్టుల కోసం అభ్యర్థులు 4 దశలను దాటాల్సి ఉంటుంది. అభ్యర్థులు మొదటి దశలో రాత పరీక్ష రెండవ దశలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ మూడవ దశలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ నాలుగవ దశలో తుది మెరిట్ జాబితా ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభంకానుండగా.. ఫిబ్రవరి 27 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.మొత్తం పోస్టులు : 260అర్హతలు : దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10о2 (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.వయస్సు : 18 నుంచి 22 ఏండ్ల మధ్య ఉండాలి.ఎంపిక : ఈ పోస్టుల కోసం అభ్యర్థులు 4 దశలను దాటాల్సి ఉంటుంది. అభ్యర్థులు మొదటి దశలో రాత పరీక్ష రెండవ దశలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ మూడవ దశలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ నాలుగవ దశలో తుది మెరిట్ జాబితా ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

## ఆర్టీసీ బస్సులో బాంబ్.. నిర్వీర్యం చేసిన బాంబ్ స్క్వాడ్



**ముంబై:** ఆర్టీసీ బస్సులో లైవ్ బాంబ్‌ను గుర్తించారు. ఈ విషయం తెలిసిన బాంబ్ స్క్వాడ్ వెంటనే ఆ బస్సు వద్దకు చేరుకున్నది. అందులో ఉన్న బాంబును నిర్వీర్యం చేసింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గణేష్‌పేట బస్ టెర్మినల్ వద్ద రెండు రోజులుగా ఒక ఆర్టీసీ బస్సు నిలిచి ఉంది. గడ్చిరోలి నుంచి వచ్చిన ఆ బస్సులో బాంబు మాదిరి పేలుడు పదార్థాన్ని బుధవారం గుర్తించారు. దీంతో బాంబు స్క్వాడ్‌కు సమాచారం ఇచ్చా రు.కాగా, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్ వెంటనే అక్కడకు చేరుకుంది. బస్సులో గుర్తి ం చిన లైవ్ బాంబును సురక్షిత ప్రాంతంలో నిర్వీర్యం చేసింది. పోలీసులు ఈ విష యా న్ని నిర్ధారించారు. దీంతో పెద్ద ముప్పు తప్పిందని తెలిపారు. మరోవైపు బస్సులో గుర్తి ంచిన బాంబును స్క్వాడ్ నిర్వీర్యం చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## దేశీ మార్కెట్‌లోకి త్వరలో హెచ్‌ఎండీ గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ ఎంట్రీ



**న్యూఢిల్లీ:**భారత్‌లో నోకియా ఫోన్లను తయారుచేస్తున్న హెచ్‌ఎండీ సొంత బ్రాండ్ స్మార్ట్‌ఫోన్‌ను లాంఛ్ చేయ నుంది. ఈ ఏడాది న్యూ స్మార్ట్‌ఫోన్‌ను దేశీ మార్కెట్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేలా హెచ్‌ఎండీ సన్నాహాలు చేపట్టింది. సొంత బ్రాండ్ స్మార్ట్‌ఫోన్‌పై హెచ్‌ఎండీ ఫోకస్ పెట్టిన క్రమంలో భారత్ మార్కెట్లో నోకియా పరిస్థితి ఏంటనే వార్తలు తలెత్తుతున్నాయి.హెచ్‌ఎండీ స్మార్ట్‌ఫోన్లు మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2024 వేదికగా లాంఛ్ చేసేందుకు కంపెనీ కసరత్తు సాగిస్తోంది. తమ సొంత బ్రాండ్ స్మార్ట్‌ఫోన్ లాంఛ్ చేసినా నోకియాతో తమ అనుబంధం కొనసాగుతుందని హెచ్‌ఎండీ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రవి కన్వర్ స్పష్టం చేశారు.భారత్‌లో నోకియా ఫోన్ల ఉత్పత్తిని తాము కొనసాగిస్తామని, విలువలతో కూడిన అత్యధిక నాణ్యతా ప్రమాణాలు కలిగిన డివైజ్‌లను అందించే దిశగా కసరత్తు సాగిస్తామని అన్నారు. అన్ని నోకియా బ్రాండ్ డివైజ్‌ల వారెంటీ ముగిసే వరకూ తమ సపోర్ట్ ఉంటుందని పేర్కొన్నారు. భారత్ మార్కెట్‌లో నోకియా ఫోన్ల ఉనికి కొనసాగుతుందని, దేశంలో తయారీ కొనసాగించడంతో పాటు హెచ్‌ఎండీ నుంచి నూతన శ్రేణి డివైజ్‌లను ప్రవేశపెడతామని రవి కన్వర్ వెల్లడించారు.

## పోలింగ్‌కు ముందు రోజు పాకిస్థాన్‌లో పేలుళ్లు.. 22 మంది మృతి



**ఇస్లామాబాద్:** రాజకీయ, ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌లో గురువారం ఎన్నికలు జరుగనున్నాయి. అయితే పోలింగ్‌కు ముందు రోజు పేలుడు సంఘటనలు జరిగాయి. పాకిస్థాన్ అభ్యర్థుల ఎన్నికల కార్యాలయాల సమీపంలో జరిగిన పేలుళ్లలో 22 మంది మరణించారు. నైరుతి ప్రావిన్స్ బలూచిస్థాన్‌లో బుధవారం ఈ సంఘటన జరిగింది. పిషిన్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థి కార్యాలయం వద్ద మొదటి పేలుడు జరిగింది. ఈ సంఘటనలో 12 మంది మృరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు.కాగా, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఖిల్లా సైఫుల్లా పట్టణంలో రెండవ దాడి జరిగింది. జమియాత్ ఉలేమా ఇస్లాం (జేయూఐ) కార్యాలయం సమీపంలో పేలుళ్లు సంభవించాయి. ఈ దాడుల వెనుక ఎవరున్నారన్నది స్పష్టం కాలేదు. అయితే ఉగ్రవాదులు, బబూచిస్థాన్ వేర్పాటు వాదులు ఈ పేలుళ్లకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ నేపథ్యంలో,జరుగనున్నాయి.

# పేదలకు మరింత చేరువుగా వైద్యం : మున్సిపల్ చైర్మన్



**కనిగిరి :** రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని ఆరవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఎక్కువమంది ప్రజలకు ఉచితంగా సేవలు అందించేందుకు రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికి సీఎం జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారని అయన కొనియాడారు.మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 4 అడుగుల ముందుకు వేసి ఫ్యామిలీ డాక్టర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.మున్సిపల్ కమిషనర్ కె డానియల్ జోసఫ్ మాట్లాడుతూ పేద ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్షరెండవ దశ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ ప్రారంభించడం జరిగిందన్నారు.వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు ఉచిత చికిత్సఅందించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కనుక పట్టణంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియర్షానంద వైద్య అధికారులు రోహిణి రెడ్డి, నాగరాజు,వార్డ్ కౌన్సిలర్ దాసరి పద్మ,మురళీకృష్ణ ,వైద్య సిబ్బంది ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీ లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ త్యాగం చేసిన జవాన్ల కోసం : సైకిల్ యాత్ర



**కొండేపి :** 14 ఫిబ్రవరి వీరజవాన్ల దినోత్సవం సందర్భంగా, అమరవీరుల జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ఒంగోలు నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర ప్రారంభించిన కీర్తి నాయుడుకి కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, జరుగుమల్లి మండలం అధ్యక్షులు గూడా శశిభూషణ్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, టంగుటూరు మండల నాయకులు లింగంగుంట చంద్రవాస్, పొన్నలూరు మండల నాయకులు కర్ణ తిరుమలరెడ్డి స్వాగతం పలికి, సైకిల్ యాత్రకు సరిపడా వసతులు ఏర్పాటు చేశారు, అతని జీవిత ఆశయం లక్ష్యం అయినటువంటి ఎవరెస్టు శిఖరాన్ని త్వరలో అధిరోహించి విజయం సాధించటానికి జనసేన పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. కీర్తి నాయుడుకి స్వాగతం పలికిన వారిలో గుంటుపల్లి శ్రీను, కిరణ్ బాబు, షేక్ కాజాహుస్సేన్, కాసుల శ్రీను, రాజా, ప్రవీణ్, మోహన్, కోటి మరి కొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో స్వామిని అధిక మెజార్టీతో గెలిపించండి : రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి



**పొన్నలూరు :** పొన్నలూరు మండలంలో రాబోయే ఎన్నికల్లో ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దామచర్ల సత్య పిలుపుని చ్చారు. మండలంలోని ముత్తర సుపాలెం, ముప్పాళ్ళ సింగర బొట్లపాలెం, వెల్లటూరు వేంపా



డు., ఉప్పలదిన్నె, వెంకు పాలెం, ముండ్లమూరి వారి పాలెం, రామన్నపాలెం, రావు లకొల్లు గ్రామాలలో బుధవా రం మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమంను ప్రారం భి ంచారు. రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి దామచర్ల సత్యను మండల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మృతురా సపా లెంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కీలకంగా పనిచేయాలని 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గా స్వామి ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పెద్దాయన దివంగత ఆంజనేయులు హయాంలో మారుమూల గ్రామాలకు సైతం మౌలిక వసతుల కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం 2014 ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. మన గ్రామానికి మన సత్యన్న కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీల కులు అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొం డ్రగుంట శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణరెడ్డి పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఇన్చార్జ్

**మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు : దద్దాల**

**అందరికీ అండగా నిలిచిన ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవండి**







**పామూరు :** వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ఏర్పాటుచేసిన ఆసరా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు పామూరు మండలం పొదుపు సంఘాల మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పేద మహిళలందరికీ రుణమాఫీ కోసం సంకల్పించిన ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తూ వారికి చేయూతనందిస్తున్న జగనన్నకు మహిళలందరూ అండగా నిలవాలని అన్నారు ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో పేద ప్రజల బాధను నేరుగా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ద్వారా ప్రజలందరికీ నేరుగా వారి ఖాతాలోనే డబ్బులు జమ చేస్తూ అవినీతికి ఎక్కడా తావు లేకుండా మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాల మహిళలకు సుమారు 25వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో విడత డబ్బు జామ చేయడం జరిగిందని అన్నారు ఇందులో భాగంగానే పామూరు మండలానికి ఏడు కోట్ల 25 లక్షలు డబ్బులు మీ ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేస్తున్నారని అన్నారు మహిళలందరూ జగనన్నకు తిరిగి బహుమతిగా రెండు బటన్లు అనగా ఎంపీ అభ్యర్థికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో సభ ధ్యక్షులు అధ్యక్షులు గా హుస్సేన్ రెడ్డి ఎంపీపీ గంగసాని లక్ష్మి జెడ్పిటిసి చెప్పిడి సుబ్బయ్య ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష సింగిల్ విండో చైర్మన్ పువాడి వెంకట సుజాత జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి జడ్పిటిసి ఓకే రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి షేక్ రషీద్ వైస్ ఎంపీపీ గంధం యేసు రత్నం కో ఆప్షన్ సభ్యులు కాజా నాయబ్ రసూల్ ఎంపీటీసీ లు వేట రాఘవేంద్ర, ఆకుపటి వెంకటేష్ గంగిరెడ్డి వెంకట నారాయణమ్మ రెక్కల అనిత ,ఏంఆది లక్ష్మమ్మ సుబ్బరత్నమ్మ శివకుమారి బ్రహ్మరెడ్డి బ్రహ్మరెడ్డి నాగార్జున నాగార్జున శ్రీనివాసులు సర్పంచులు వరమ్మ నాగలక్ష్మి రవణమ్మ రాధాకృష్ణమూర్తి శ్రీనివాసులు గురవయ్య శ్రీకాంత్ రెడ్డి వేణుగోపాల్ కొండబాబు నారాయణరెడ్డి వెంకటరమణమ్మ విజయ్ శేఖర్ నారాయణ వరలక్ష్మి ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మరెడ్డి వైసీపీ నాయకులు గోపాల్ రెడ్డి శ్రీహరి రెడ్డి సిద్ధారెడ్డి పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి కమతం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం : మున్సిపల్ చైర్మన్



**కనిగిరి :** బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం అని ఎస్.బి.సి.సి సెల్ సభ్యులు కిరణ్ కుమార్ అన్నారు.కనిగిరి మండల పరిధిలోని బడుగులేరు గ్రామంలో బుధవారం బాల్య వివాహాల రహిత సమాజమే ధ్యేయంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,మండల న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో,కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ, ఎస్.బి.సి.సి సెల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం,బాలిక వికాసం, పౌష్టికహారం పై అవగాహన కార్యక్రమం జరిగింది.బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం అబ్బాయికి 21 ఏళ్లు, అమ్మాయికి 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయకూడదన్నారు.ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. చేయి చేయి కలుపుదాం బాల్యవాహాముల నిర్మూలనకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సచివాలయం ఎ ఎన్ ఎం మల్లేశ్వరి,వి ఓ ఎ పి. శైలజ,ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు,కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి.సలోమి,అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి,శారమ్మ,ఆశా కార్యకర్త ప్రేమమ్మ, గ్రామస్తులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలుకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్



**కనిగిరి :** మహా శివరాత్రి హిందువులకు పవిత్రమైన పండుగని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుదవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో కొండ పై వెలసిన శివాలయములో శివభక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ఆలయములో శివ భక్తులు సౌకర్యార్థమై భక్తులకు దర్శనం చేసుకుని సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. కనిగిరి పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ కోటేశ్వరరావు వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ సచివాలయం సిబ్బంది ప్రసాద్ రెడ్డి,వైసీపీ నాయకులు అరునోధర్ మన్సూర్ మళ్ళీ కార్జున తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నీటి సమస్య పరిషరించండి : టిడిపి ఇన్చార్జ్



**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెం నియోజకవర్గ నీటి సమస్యపై నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జేఈ శ్రీకాంత్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ముందుగా ఆయన నీటి ట్యాంకర్లు ఆగిపోవడానికి గల కారణాలు జై శ్రీకాంత్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నీళ్ళు లేక మహిళలు బిందెలతో రోడ్డు ఎక్కే పరిస్థితి వచ్చిందన్నారు. నీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు అధికారులు నిర్లక్ష్యం కారణంగానే నీటి సమస్య ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఇకనైనా అధికారు వెంటనే స్పందించి ప్రజలకు సజా సజావుగా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేపడుతామని టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు తెలియజేశారు.కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన దద్దాల



**కనిగిరి :** కనిగిరి పట్టణంలోని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ బుధువారం వైసీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యకర్తలకు అందరికి అందుబాటులో ఉండేవిధంగా కనిగిరి పట్టణ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమీపంలో కార్యాలయ సమీపంలో వైయస్సార్ పార్టీ కార్యాలయాని ఏర్పాటు చెయ్యడంజరిగింది. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ఆరు మండలాలకు సంబంధించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు, వారి సమస్యలు ఏమైనా ఉంటే కార్యాలయానికి వచ్చి వారి పరిష్కరించుకోవచ్చు ఆయన కోరారు . వైయస్సార్ పార్టీ కార్యక్రమాలు అన్ని ఇక్కడ జరుపుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వేదపండితులు దద్దాలను ఆశీర్వాదించారు. అంతేకాకుండా అందరూ కలిసి కలిసికట్టుగా పనిచేసి కనిగిరి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీని ఎగిరే విధంగా చూడాలని ఆయన నాయకులను, కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, జె సి ఎస్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై

# పాలక ప్రభుత్వానిది అబూత కల్పన

**పూర్తి చేయనిదే ఏ విధంగా ప్రారంభిస్తారు**

**రౌండ్ టేబుల్ సమావేశంలో ధ్వజమెత్తిన రాజకీయ పార్టీల నాయకులు**





**మార్కాపురం :** రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై పాలక ప్రభుత్వం చర్యలు మంచిది కాదని, జరగని పనిని జరిగినట్లు చూపించి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ధ్వజమెత్తారు. శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి కొరకు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం 1800 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని మరియు మార్కాపురం డివిజన్ కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు ప్రకటన చేయాలని కోరుతూ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే, జాతికి అంకితం చేయనిదే ఎన్నికలకు రామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాట నెరవేరకపోవడంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశం జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెబుతారనే కారణంతో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానిదే ప్రారంభిస్తామని కపట నాటకాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు రాబట్టలేకపోయారని విమర్శించారు. పశ్చిమ ప్రకాశంలోని ఎమ్మెల్యేల చేతకానితనమే మార్కాపురం జిల్లా ఏర్పాటు కాలేదని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు డి.సోమయ్యలు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదని ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే గత బడ్జెట్లో 101 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడమన్నారు. సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా పూర్తికాని ప్రాజెక్టును ఏ విధంగా ప్రారంభిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిజంగా ప్రాజెక్టు పూర్తయితే అఖిలపక్ష పార్టీల నాయకులను తీసుకుపోయి చూపించాలని కోరారు. ఇక ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై మీన మీసాలు లెక్కించవద్దని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకులు ఎం.వి. సురేష్, బిజెపి పార్టీ ఇన్'చార్జి పి.వి.కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు రెహనా బేగం, జి.బాల నాగయ్యలు మాట్లాడుతూ కేవలం మిగులు జలాల మీదనే వేలకోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాలు ఏర్పాటు చేస్తేనే ప్రాజెక్టు ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలతో ఉన్న కృష్ణానది పరివాహక ప్రాంత సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేసి మిగులు జలాలు కాకుండా నికర జలాలు కేటాయించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసిన తర్వాతనే ప్రాజెక్టు ప్రారంభించాలని, మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటుపై ప్రకటన చేయాలని, ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటిస్తూ అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు మంజూరు చేయాలని, రానున్న వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే దొనకొండ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని, పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.రూబెన్ జనసేన నాయకులు సిరిగిరి శ్రీను, బొందిలి కాశీరాం సింగ్, కె.వి.పి.ఎస్ నాయకులు రాజు, ప్రజా సంఘ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# శివపార్వతుల కళ్యాణం
### - కళ్యాణానికి హాజరైన ప్రముఖులు




**కొండపాక, ఫిబ్రవరి 7**

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని స్వయంభూ శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శివపార్వతుల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. స్వయంభు శంభు లింగేశ్వర దేవాలయ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవానికి భక్తులు దుద్దెడ గ్రామమే కాకుండా పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో వేసిన ముత్యాల పందిరిలోకి స్వామి వారిని స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుంచి భక్తుల కోలాటాలు, బాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల తో ఎదురుకొలుగా తీసుకువచ్చారు.

వేదపండితుల వైదిక నిర్వహణలో శివపార్వతుల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తాన శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. బండి కీర్తి -మాధవరెడ్డి, కూర సునీత - శ్రీనివాస్ దంపతులు కళ్యాణం పై కూర్చున్నారు.ఈ సందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రథోత్సవంలో శివపార్వతుల విగ్రహాలను ఘనంగా ఊరేగించారు.స్వయంభూ శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణానికి పలువురు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధా కిషన్ శర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాంరెడ్డి, సిద్ధిపేట త్రీ టౌన్ సిఐ బాను చందర్, వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని పలువురు ప్రముఖులు,అభిమానులు ,సికింద్రాబాద్ కు చెందిన భక్తులు పద్మ రాజేశ్వర్, రమా శ్రీనివాస్ లు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమం లో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్ సభ్యులు పెద్దంకుల శ్రీనివాస్, రాఘవ రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశం,మంచాల కృష్ణమూర్తి, అనంతుల నరేందర్ ,పెద్దిగంగాధర్, వెంకట రమణ,గోనె శ్రీనివాస్,పెద్ది కుమార్,వడ్లకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

**హైదరాబాద్ :** తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు. వీరితో పాటు ఉద్యోగులకు కూడా సెలవులను ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. రేపు షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఇది ముస్లింలు జరుపుకునే పండుగ. ఈ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇక, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల క్యాలెండర్లో ఫిబ్రవరి 8వ తేదీని షబ్-ఎ-మెరాజ్కు ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం జరిగింది.అయితే, ఈ ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. ఇక, తాజాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా మార్చి పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. ఫిబ్రవరి 8 అంటే రేపు షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఈ పండుగ రోజును ముస్లింలు ఎంతో పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజు మసీదులను దీపాలతో ఎంతో అందంగా ముస్తాబు చేస్తారు.ఫిబ్రవరి 8వ తేదీ తర్వాత సాధారణ సెలవులు లేవు : హిందువులు శివరాత్రి పండుగ సందర్భంగా రాత్రంతా ఏ విధంగా అయితే జాగారం చేసి దేవుని ప్రార్థిస్తారో, అదే విధంగా ఫిబ్రవరి 8న ముస్లింలు కూడా రాత్రంతా జాగారం చేస్తారు. అంతేకాదు ఆ రాత్రంతా వారు ప్రార్థనలు చేస్తూ ఉండిపోతారు. ఇక, ఈ షబ్-ఎ-మెరాజ్ పండగ రోజున ఇస్రా, మేరాజ్ల కథను మసీదుల్లో ఉండే వారందరికీ వివరిస్తుంటారు. ముస్లింలకు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పండుగ రోజున తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెలవుగా ప్రకటించడంతో ముస్లింలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక రేపు (ఫిబ్రవరి 8న) తెలంగాణ ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించడంతో ఆ రోజున ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు




మూత పడనున్నాయి. ఇకపోతే ఫిబ్రవరి 8వ తేదీ తర్వాత ఈ నెలలో సాధారణ సెలవులు అస్సలు లేవు. ఇక, వచ్చే నెల అంటే మార్చి నెలలోనే సాధారణ సెలవులు ఉన్నాయి. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా సెలవు ఉంటుంది. మార్చి 25న హెూలీ పండగ, మార్చి 29వ తేదీన గుడ్ ఫ్రైడే సందర్భంగా సెలవులు ఉండనున్నాయి.

# నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యం



**హైదరాబాద్ :** తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు. జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సురేఖ గారు ప్రారంభించారు. తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్సైట్ లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క సారాలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ (ఆన్లైన్, ఆఫ్ లైన్), టి యాప్ ఫోలియో (ఆన్లైన్), పోస్టల్ డిపార్ట్మెంట్ల (ఆఫ్ లైన్) ద్వారా ఎవరి పేరు మీదైతే బంగారం సమర్పించాలనుకుంటున్నారో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తున్నది. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6 వేల కేంద్రాలు) ఈ సేవలను అందిస్తాయి. దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుంది. బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లైతే, పోస్టల్ డిపార్ట్ మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం

**హైదరాబాద్ :** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

## అగ్రం పహాడ్ జాతరకు సిపిని ఆహ్వానించిన పూజారులు



**వరంగల్ :** ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆత్మకూరు మండలం అగ్రంపాడు లో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లతోపాటు జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు మరియు ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ వాళ్ళని దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై దృష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి,భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

# రామచంద్ర యాదవ్ ఇంటిపై పోలీసుల దాడిని అందించిన బనగానపల్లె నియోజకవర్గ ఇన్చార్జి గోగుల సుగుణమ్మ...




**బనగానపల్లె, ఫిబ్రవరి 7, :** ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఇంటిపై పోలీసులు ఏకపక్షంగా చేసిన దాడిని బనగానపల్లె నియోజకవర్గం బీసీవై పార్టీ ఇంచార్జ్ గోగుల సుగుణమ్మ తీవ్రంగా ఖండించారు. పోలీసులు అధికార పార్టీకి ఒకలాగా ప్రతిపక్ష పార్టీలకు ఒకలాగా నిర్ణయం తీసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసుల బనాయిస్తున్నారని పోలీసులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని గోగుల సుగుణమ్మ బుధవారం నాడు తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో బీసీవై పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని రాష్ట్ర బీసీవై పార్టీ సమన్వయ సారథి మరియు బనగానపల్లె నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జి గోగుల సుగుణమ్మ తెలిపారు...

# మేడారం జాతరలో ఉచిత వైఫై సేవలు



**ములుగు :** జిల్లా అటవీ ప్రాంతంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరలో కమ్యూనికేషన్ సేవలు ఎంతో కీలకం కానున్నాయి.మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధమైంది.జాతరలో సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు భక్తులకు ఉచిత వైఫై సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.భక్తులు అధికంగా ఉండే 16 ప్రధాన ప్రాంతాల్లో ప్రజలందరూ ఉచితంగా వైఫై సేవలను వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## నేటి నుండి రాజన్న ఆలయ ధర్మశాలలు ద్వారా బుకింగ్

**వేములవాడ :** వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ధర్మశాలల బుకింగ్ కొరకు నేటి నుండి ఆలయ అధికారులు ఈ టికెటింగ్ సేవలను అందుబాటులోని



తీసుకువచ్చారు. ఇకనుండి ఎవరైనా దేవాలయ రూమ్ లు (ధర్మశాలలు) కావాలనుకునేవారు ఈ టికెటింగ్ సేవలను వినియోగించుకొనగలరని , అలాగే తదితర ఆన్లైన్ సర్వర్ల ద్వారా కూడా బుకింగ్ చేసుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు.

# మేడారం జాతరకు ఆరువేల ప్రత్యేక బస్సులు

**మేడారం :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భక్తులను తరలించేందుకు ఆరు వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు మంగళవారం ప్రకటించింది.మేడారం జాత ర 21 నుంచి 24 వరకు జరుగనుండగా, భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్టు తెలిపింది.ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమక్క-సారలమ్మ జాతర సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఉన్నతాధికారు లతో కలిసి సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్శాఖ మంత్రి సీతక్క పరిశీలించినట్టు ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

16న మేడారంలో టీఎస్ఆర్టీసీ బేస్క్యాంప్ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరలో దాదాపు 14 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు.30 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఆయా జిల్లాల భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేస్తామని సజ్జనార్ చెప్పారు...




## నేషనల్ హైవేకు రహదారిని నూతనంగా నిర్మించాలని

**హైదరాబాద్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క తండ్రి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మల్లు అఖిలాండము గారి వర్ధంతి మరియు సోదరులు మాజీ కేంద్రమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు శ్రీ మల్లు అనంత రాములు గారి వర్ధంతి ల సందర్భంగా వారి సమాధులు వద్ద ఘనంగా నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం దంపతులు వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు అనంతరం వైరా మున్సిపాలిటీ పదో వార్డ్ గండగల పాడు నుండి లక్ష్మీపురం వరకు ఉన్న డొంక రోడ్డును బట్టి గారి చొరవతో 40 అడుగుల వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తూ మా గ్రామం నుంచి నేషనల్ హైవేకు రహదారిని నూతనంగా నిర్మించాలని దాని కావలసిన భూసేకరణ రోడ్డు నిర్మాణ పనుల తదితర వివరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, నూతి సత్యనారాయణ , పొదిల హరినాథ్ , కర్నాటి హనుమంతరావు, లక్ష్మీపురం ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ ప్రభుత్వ అధికారులు

# సందీప్ కిషన్ ఊరు పేరు భైరవ కోన స్పెషల్ ప్రీమియర్స్ అప్‌డేట్



సందీప్ కిషన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం ఊరు పేరు భైరవ కోన . ఫాంటసీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ఫిబ్రవరి 16న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఊరు పేరు భైరవకోన పెయిడ్ ప్రీమియర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. అడ్వాన్స్‌గా రెండు రోజులపాటు పెయిడ్ ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఈ స్పెషల్ షోలు ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా ఎంపిక చేయబడ్డ పట్టణాల్లో అందుబాటులో ఉండనున్నాయి. మేకర్స్ సినిమా సక్సెస్ పట్ల ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నారో తాజా అప్‌డేట్‌తో అర్థమైపోతుందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. గతంలో శ్రీవిష్ణు హీరోగా నటించిన సామజవరగమన చిత్రానికి రెండు రోజులు ప్రీమియర్స్ వేయగా.. సూర్ హిట్‌గా నిలిచింది. మరి సందీప్ కిషన్ సినిమా కూడా ఇదే రేంజ్‌లో సక్సెస్ అందుకుంటుందా.. అనేది చూడాలంటున్నారు సినీ జనాలు. విడుదలకు ముందే ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలయన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. మ్యూజిక్ లవర్స్ మనసు దోచేస్తోంది. ఈ ఒక్క సాంగ్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా తెరకెక్కిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్షయిటింగ్‌గా చూస్తున్నారు.



# అడివిశేష్ 'జీ 2'లో విలన్‌గా బాలీవుడ్ నటుడు?



టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ నటిస్తున్న తాజా చిత్రం 'జీ 2'. 2018లో శేష్ హీరోగా శశి కిరణ్ టిక్కా తెరకెక్కించిన 'గూఢచారి' బాక్సాఫీసు వద్ద హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి కొనసాగింపుగా 'జీ2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు వినయ్ కుమార్ దర్శకత్వం వహించనుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో విలన్ రోల్‌కు సంబంధించి ఒక సాలిడ్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో విలన్‌గా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కనిపించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఇమ్రాన్ హష్మీ మరోవైపు పవన్ కళ్యాణ్ ఓజీలో విలన్‌గా టాలీవుడ్ అరంగేట్రం చేయబోతున్నాడు. ఇక
ఈ బ్లాక్‌బస్టర్ సీక్వెల్‌లో అడివిశేష్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటి బనితా సంధు నటించనుంది. బనితా సంధు బాలీవుడ్ మూవీ అక్టోబర్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా 'జీ2' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. ఇక ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీవీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## భర్తతో విడాకులు తీసుకున్న స్టార్‌కిడ్..!
## 12 ఏళ్ల వైవాహిక జీవితానికి తెరదించిన ఈషా డియోల్..!





ఇటీవల కాలంలో పలువురు సినీతారలు పెళ్లి చేసుకొని కొత్త జీవితంలోకి అడుగు పెడుతుండగా.. మరకొందరు తమ వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నారు. సినిమా పరిశ్రమలో నటీనటుల విడాకులు కొత్తేం కాదు. ఇటీవల సినీతారలు విడిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ సైతం భర్త నుంచి విడాకులు తీసుకున్నది. ఆమె ఎవరో కాదు ప్రముఖ నటి హేమమాలిని-ధర్మేంద్రల ముద్దుల తనయ ఈషా డియోల్ సైతం తన 12 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటి ంచింది. ఒకరికొకరం పరస్పర అంగీకారంతోనే భరత్, తాను విడిపోయామని ఈషా.. పిల్లలకు మాత్రం తమకు చాలా ముఖ్యమని పేర్కొంది. ఉన్నట్టుండి ఒక్కసారి స్టార్‌కిడ్ విడాకులు ప్రకటించడంతో అభిమానులంతా షాక్‌కు గురయ్యారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఈషా విడాకులు చర్చనీయాంశంగా మారాయి. ఈషా 20212లో భరత్ తక్తానీని వివాహమాడింది. ఆ సినిమాల్లో బిజీగా ఉండగానే పెళ్లి చేసుకొని.. యాక్టింగ్‌కు బ్రేక్ ఇచ్చింది. తర్వాత ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. అయితే, ఏడాది వరకు అన్యోన్యంగా ఉన్న భరత్, ఈషా.. గతేడాది వివాహ వార్షికోత్సవం సందర్భంగా భర్తతో దగ్గరగా ఉన్న ఫొటోలును షేర్ చేసింది. ఆ తర్వాత ఎప్పుడూ పిల్లలను ఫొటోలను మాత్రం షేర్ చేస్తూ వస్తుండేది. అప్పుడు ఇద్దరి మధ్య ఏమో జరిగి ఉంటుందని.. విడి పోతున్నారనే వార్తలు వచ్చాయి. తాజాగా విడిపోయినట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చింది. ఈషా డియోల్ 2002లో 'కొయి మేరో దిల్ సే పూచే' ఇచ్చింది.

# రామ్ చరణ్‌తో నటించే ఛాన్స్.. 'ఆర్‌సీ16' కోసం బుచ్చిబాబు ఇంట్రెస్టింగ్ వీడియో!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' డైరెక్టర్ బుచ్చిబాబు సాన కలయికలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నారు. ఇక 'ఆర్‌సీ 16' అని వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రలో జరిగే క్రీడా నేపథ్యంలో రానుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుండగా.. తాజాగా ఈ మూవీలో నటించేందుకు ఆసక్తి ఉన్నవారికి క్రేజీ అప్‌డేట్ ఇచ్చాడు దర్శకుడు బుచ్చిబాబు సాన. ఈ సినిమా ఉత్తరాంధ్ర ప్రాంత కథ కావడంతో.. ఆ ప్రాంతానికి చెందిన ఔత్సాహిక నటీనటుల అవసరం ఈ సినిమాకు ఉంది. అందుకే.. ఉత్తరాంధ్ర భాష అనర్గళంగా మాట్లాడగల నటీనటులకోసం 'ఆర్‌సీ16' టీమ్ టాలెంట్ హంట్ నిర్వహించనున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు సాన తెలిపాడు. ఇక విజయనగరం, సాలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఫిబ్రవరి 07 నుంచి 17వ తేదీ వరకూ ఆడిషన్స్ నిర్వహిస్తామని చిత్రబృందం తెలిపింది. ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్రకు చెందినవారు.. నటనపై ఇంట్రెస్ట్ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని బుచ్చిబాబు సాన వెల్లడించాడు. 'ఆర్‌సీ 16'అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో నిర్మించనున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని బుచ్చిబాబు సిద్ధం చేశారని యూనిట్ సభ్యులు తెలిపారు.

# ఏవో పాత జ్ఞాపకాలు నావి.. తీపియైతే కావు.. సిద్దు జొన్నలగడ్డ టిల్లు 2 గ్లింప్స్



టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటిస్తోన్న తాజా చిత్రం టిల్లు 2 డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సిద్దు జొన్నలగడ్డకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. టిల్లు 2 గ్లింప్స్‌ను షేర్ చేశారు మేకర్స్. సిద్దు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో షురూ అయింది గ్లింప్స్. టిల్లుకు బర్త్ డే విషెస్ చెప్పిన హీరోయిన్.. గతేడాది నీ పుట్టినరోజు నువ్వెక్కడున్నావ్ అని అడుగుతుంది. ఆ తర్వాత ఫస్ట్ పార్టు సీన్లను మరోసారి చూడొచ్చు. మేం మా ఫ్రెండ్స్ అంతా కలిసి సినిమా చూసినం. నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి.. పాతయే గానీ తీపియైతే కావు.. అంటూ సిద్దు తనదైన స్టైల్‌లో చెబుతున్న డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచు తున్నాయి. మేకర్స్ చాలా రోజు క్రితం సిద్దు జొన్నల గడ్డ, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీలో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న పోస్టర్ ఒకటి లాంఛ్ చేయగా.. ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. నో క్యాప్షన్.. ఓన్లీ యాక్షన్.. 2024 మార్చి 29లో టిల్లు 2 మీ దగ్గరలోని థియేటర్లలో సందడి చేయనుంది.. అంటూ రిలీజ్ చేసిన హాట్ లుక్‌లో సిద్దు, అనుపమను ఎత్తుకుని కనిపిస్తూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు.
టిల్లు 2 నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు టికెటే కొనకుండా పాటలకు మంచి స్పందన వస్తోంది. డీజే టిల్లుతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సిద్దు జొన్నల గడ్డ ఈ సారి టిల్లు 2లో టైటిల్‌కు తగ్గట్టుగా డబుల్ డోస్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించబోతున్నట్టు ఇప్పటివరకు రిలీజ్ చేసిన రషెస్‌తో క్లారిటీ ఇచ్చేస్తున్నారు మేకర్స్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఈగల్ వెనక్కి తగ్గడానికి కారణం హనుమాన్ మహత్యమేనా..?



ఈగల్ సినిమా ఎక్కడ వెనక్కి తగ్గింది.. ఫిబ్రవరి 9న చెప్పినట్టుగానే వస్తుందిగా అనుకుంటున్నారు కదా..? నమ్మడానికి విచిత్రంగా అనిపించినా రవితేజ వెనక్కి తగ్గిన మాట మాత్రం వాస్తవమే. దానికి కారణం కూడా హనుమాన్ సినిమానే. ఈ విషయం తెలియాలంటే దీని వెనుక కథ పూర్తిగా తెలుసుకోవాలి. ఈ మధ్య కాలంలో సినిమా టికెట్ రేట్ల విషయంలో నిర్మాతలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ సినిమాకు ఎంత టికెట్ రేట్ పెడితే ప్రేక్షకులు వస్తారనే విషయం మీద డిబేట్లు కూడా బాగానే పెట్టుకుంటున్నారు. ఎందుకంటే స్టార్ హీరోల సినిమాలకు కూడా ఎక్కువ టికెట్ రేట్ పెడితే ప్రేక్షకులు రావడానికి అసలు ఆసక్తి చూపించడం లేదు. ఎలాగో నెల రోజుల్లో ఓటీటీలో వస్తుంది కదా అని ఇంట్లోనే ఉండిపోతున్నారు. అలా కాకుండా నార్మల్ టికెట్ రేట్ ఉన్నప్పుడు మాత్రం ఖచ్చితంగా థియేటర్‌కు సినిమా చూడటానికి కుటుంబంతో పాటు వస్తున్నారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ హనుమాన్ సినిమానే. సంక్రాంతికి విడుదలైన ఈ సినిమా ఏకంగా 300 కోట్లు వసూలు చేసింది. ఈ సినిమాకు ఎలాంటి టికెట్ రేట్లు పెంచుకోలేదు.. ప్రభుత్వానికి తమ సినిమాకు రేట్లు పెంచుకోవడానికి పర్మిషన్ కూడా అడగలేదు.. సింగిల్ స్క్రీన్స్ లో 150 రూపాయలు, మల్టీప్లెక్స్ లలో 200 రూపాయలతోనే వచ్చింది హనుమాన్. ఐమాక్స్, ఏఎంబి మాల్ లాంటి థియేటర్స్ లో మాత్రమే 295 రూపాయలు ఉంది. ఇది కాకుండా మిగిలిన థియేటర్లలో కేవలం 200 రూపాయల టికెట్ మాత్రమే ఈ సినిమాకు ఉంచారు నిర్మాతలు. తమ సినిమాను అందరూ చూడాలి.. దానికి తోడు లాంగ్ రన్ ఉండాలి.. అందుకే నామినల్ టికెట్ రేట్లతోనే వస్తున్నట్టు ముందుగానే చెప్పారు దర్శక నిర్మాతలు. ఈ ప్లాన్ హనుమాన్ సినిమాకు బాగా వర్కౌట్ అయింది కూడా. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే రిపీట్ ఆడియన్స్ కూడా ఉంటారు అని హనుమాన్ మరోసారి నిరూపించింది. ఇప్పుడు ఈగల్ సినిమా కూడా ఇదే చేయాలని చూస్తున్నారు నిర్మాతలు. సాధారణంగా రవితేజ లాంటి స్టార్ హీరో ఉన్నప్పుడు ఖచ్చితంగా టికెట్ రేట్లు 295 రూపాయలు ఉంటుంది.
కానీ ఈగల్ సినిమా విషయంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి మల్టీప్లెక్స్ లలో 200 రూపాయలు మాత్రమే రేట్ పెట్టాలని నిర్ణయించుకున్నారు. అ లాగే సింగిల్ స్క్రీన్స్‌లో 150 రూపాయలు మాత్రమే ఉంది. ఇక ఏపీలో 147, 177 అలాగే కంటిన్యూ కానుంది. సినిమా బాగుంటే ఈ టికెట్ రేట్లతోనే భారీ కలెక్షన్లు వస్తాయని గతంలో చాలా సినిమాలు నిరూపించాయి.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com